జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 07-7-2025 పేజీలు : 9



కరీంనగర్ టౌన్, జూలై 6: బల్దియా ఎన్నికలకు ఇంకా ముహూర్తం ఖరారు కాలేదు. ఎప్పుడు జరుగుతాయో తెలియదు. కానీ నగరంలో పలు డివిజన్లలో అప్పుడే ఎన్నికల కోలాహలం కనిపిస్తోంది. వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తయింది. ఎన్నికలపై అధికారులకు సమావేశాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 30లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ అందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది. దీంతో పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే లేదా ఆ తర్వాత కొద్ది రోజులకైనా మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని రాజకీయ శ్రేణులు భావిస్తున్నారు. మరికొందరు అక్టోబరు, నవంబరు లేదా ఈ ఏడాది చివరలో తప్పకుండా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని, హైకోర్టు ఈ ఎన్నికలపై జోక్యం చేసుకుంటుందని ధంకా బజాయించి చెబుతున్నారు. దీంతో ద్వితీయశ్రేణి నాయకులంతా ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. అటు గ్రామాల్లో ఇప్పటికే ఎన్నికల వేడి రాజుకోగా ఇటు మున్సిపాలిటీల్లోనూ ఎన్నికల సందడి మొదలైంది. కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా పోటీ చేయాలనుకునే ఔత్సాహికులంతా అప్పుడే ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు.

మిగతా 4లో...

# 'స్థానిక' సందడి





## ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలనైనా నాటాలి

- 14వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలు నాటాం
- ఈ ఏడాది 45లక్షల మొక్కలను నాటడమే మా లక్ష్యం
- మొక్కలు నాటడం వల్లే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం
- వన మహోత్సవంలో సింగరేణి సిఎండి బలరాం

గోదావరిఖని , జులై 6(ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలనైనా నాటాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆర్జీవన్ ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ ఫిల్టర్ బెడ్ వద్ద మనోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

మిగతా 6లో...



## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్ బ్యూరో,జూలై 06, (ప్రజాజ్యోతి) : నగరంలోని ఆరేపల్లి మెయిన్ రోడ్డులో మసీద్ వద్ద నుండి ఎస్డీఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గత పాలకులు శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని అన్నారు.

మిగతా 6లో...

## ఐఎన్టీయూసీ కృషి - క్వార్టర్స్‌కు పెయింటింగ్ నిధుల మంజూరు



**రామగిరి, జూలై 2 (ప్రజాజ్యోతి) :** రామగుండం-3 ఏరియాలోని కార్మికుల నివాసాల (క్వార్టర్స్) పునరుద్ధరణలో భాగంగా, పెయింటింగ్ పనుల కోసం రూ.20 లక్షల నిధులను మంజూరు చేసినట్లు ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి తెలిపారు. వివిధ సమావేశాల్లో ఈ అంశాన్ని అనేకసార్లు యాజమాన్య దృష్టికి తీసుకెళ్లినట్లు, చివరికి నిధుల మంజూరుకు అనుమతి లభించడం తమ కృషికి నిదర్శనమని ఆయన చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పెయింటింగ్ నిధుల మంజూరుకు సహకరించిన ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావుకు రవీందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల క్వార్టర్స్‌లో మిగిలిన సమస్యల పరిష్కారానికీ ఐఎన్టీయూసీ తరపున కృషి కొనసాగుతుందన్నారు.

# సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలి

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 6:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కేటాయించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ఛానళ్లు పత్రికలలో దళిత గిరిజన జర్నలిస్టు ఏండ్ల తరబడి తరబడి పనిచేస్తున్నారని వారంతా చాలీచాలని వేతనాలతో జీవితం విల్లవిస్తున్నారని మంత్రితో తెలిపారు. అదేవిధంగా కుటుంబ భారంతో సతమతమవుతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రత్యేకంగా కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలని మంత్రికి విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్లు, అంబేద్కర్ అభయ హస్తం వంటి పథకాలను ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. అదేవిధంగా ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకమైన దళిత గిరిజనకు ప్రత్యేకంగా కేటాయించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు స్వామి నాయకులు దేవేందర్ పాల్గొన్నారు.

# సింగరేణి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - జేపీసీ నాయకులు



**రామగిరి, జూలై 06 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో మంగళవారం సింగరేణి కార్మిక యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి జూలై 9న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో జేపీసీ కన్వీనర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటీయూసీ సెక్రటరీ జూపాక రామచందర్, సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, టీజీబీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడమే ఈ సమ్మె ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్‌ను తిరిగి కార్మికులకు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలనీ,. బొగ్గు తీసే పనుల్లో పర్మనెంట్ కార్మికులనే నియమించాలనీ, కొత్త బొగ్గు గనులు ఏర్పాటు, గనుల్ని వేలం వేయకుండా సింగరేణికే కేటాయింపు, నెలకు కనీసం రూ.9000 పెన్షన్ కల్పిన, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్లను కేంద్ర ప్రభుత్వానికి జేపీసీ తరపున తెలిపారు. కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెలో ప్రతి కార్మికుడు భాగస్వామి కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ యూనియన్ నాయకులతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శభాష్...సింగరేణి చైర్మన్

**20వేలకు పైగా మొక్కలు నాటిన బలరాం**

**బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ**



**గోదావరిఖని , జూలై 6 (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నడుం బిగించారు.ఒకవైపు సింగరేణి వల్ల విధ్వంసం జరుగుతున్నప్పటికీ మరో వైపు ఈ విధ్వంసాన్ని కొంత వరకైనా అధిగ మించేందుకు తనవంతుగా పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారు. అధికారం హోదా పక్కన పెట్టి సాధారణ శ్రామికుని వలె పలుగు,పార పట్టుకొని స్వయంగా వేలాది మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిస్తున్నారు.తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్.బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలో స్వయంగా 19,570 మొక్కలను నాటి శభాష్ అనిపించుకున్నారు.చైర్మన్ నాటిన మొక్కలు ప్రస్తుతం వనాలుగా పెరుగుతున్నాయి.ఆదివారం గోదావరిఖనిలో వెయ్యి మొక్కలు నాటేందుకు సింగరేణి ఆర్జీవన్ యాజమాన్యం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది.బలరాం ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా 500 మొక్కలను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి



**కొనరావుపేట జూలై.6(ప్రజా జ్యోతి)** మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన బర్మ బీరయ్య అనే గొర్ల కాపరికి చెందిన పదివేల రూపాయల విలువచేసే గొర్రె విద్యుత్ షాక్ తో మృతి చెందింది రోజు మాదిరి గానే గొర్రెల మందను మేతకు తీసుకు వెళ్ళగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంటు షాక్ తగలడంతో గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది దీంతో బీరయ్యకు విద్యుత్ సంస్థ నుండి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు

# శిథిలావస్థకు చేరుకున్న తొగురుమామిడికుంట బ్రిడ్జి



**చొప్పదండి ,జూలై 6 (ప్రజా జ్యోతి):** చొప్పదండి-తొగురు మామిడికుంట బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకున్నదని, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందని 1వ వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రిడ్జి దాటవలసి వస్తున్నదని వాపోతున్నారు. ఈ బ్రిడ్జి పైనే ప్రజలతోపాటు వివిధ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే తాము చొప్పదండి వారసంతకు నిత్యావసర సరుకుల కోసం వెళ్లాలంటే పోను 3 కి. మీ, రాను 3 కి. మీ ఆరు కి.మీ. ప్రయాణం చేయవలసి వస్తున్నదని తెలిపారు. కూరగాయల సంత ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## డా:శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




**కోనరావుపేట:జూలై.6(ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు కొనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో నిశాన్ దో ప్రధాన్, దో విధాన్ నహీ చెలేగా.. నహీ చెలేగా. అనే నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారని దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత ఆర్టికల్ 370 ని రద్దు చేసి జమ్మూకశ్మీర్‌ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత అని కొనియాడారు అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జింక వెంకటి, దుర్గం తిరుపతి, చింతల పర్శరాములు, చల్ల జితేందర్ రెడ్డి, ఎక్కాలదేవి జలందర్, కదర్ల వికాస్, పొన్నం మహేష్, లంబ వేణు, విజయ్, బుర్ర శంకర్, అంకమోలా శంకర్, బిజెపి సీనియర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 6:**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువ గల గురువు, శిష్యుల బంధాన్ని ఆనాటి కాలంలో తెలియపర్చిన వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు. తెలంగాణలో నివసిస్తున్న 6 లక్షల ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వమే అధికారకంగా జయంతి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వమే స్థలం కేటయించి ఎకలవ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు లోకిని శారద, నాయకులు మానుపాటి సంపత్, రేవెల్లి శీనయ్య, రేవెల్లి సుమన్, మానుపాటి ఆంజనేయులు, మానుపాటి వెంకటేష్, అల్లెపు ఆంజనేయులు, లోకిని సది, రేవెల్లి సమ్మవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

**కొనరావుపేట: జూలై.6(ప్రజా జ్యోతి)**



మొహర్రం పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో మండలంలోని పల్లిమక్త గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు గత 11 రోజులుగా గ్రామంలోని మసీదు వద్ద నెలకొల్పిన ఫిర్లను డప్పు చప్పులతో పాటు గ్రామంలోని పురవీధుల నుండి ఊరేగింపు చేశారు.

# ఇమామ్ హుస్సేన్ స్ఫూర్తి...మొహర్రం వేడుకలు

## ఘనంగా మొహర్రం వేడుకలు





**వీణవంక జూలై:6 (ప్రజాజ్యోతి)**
మొహర్రం పండుగను అత్యంత పవిత్రంగా ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో వీణవంక మండల ప్రజలు జరుపుకుంటారని,వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలోనే కాక వివిధ గ్రామాలలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతుందని మొహర్రం కమిటి మెంబర్స్ తెలిపారు. త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా గ్రామాల్లోని మస్జీదు, చావిడిల్లో నెలకొల్పిన పీర్లను గ్రామాల్లోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా కమిటి మెంబర్స్ మాట్లాడుతూ మొహర్రం పండుగను తెలుగు ప్రాంతాల్లో పీర్ల పండుగ అంటారు. షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు. దైవప్రవక్త ముహమ్మద్ గారి మనమళ్ళు హసన్, హుస్సేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారు. రక్తం కారేలా ఒళ్ళు కోసుకుంటారు. కొరడాలతో కొట్టుకుంటారు. నిప్పుల గుండం తొక్కుతారు. పీరుల్ని పీర్లచావడిలో ఉంచుతారు. ఇందులో హిందువులు కూడా ఎక్కువగా పాల్గొంటారు. ఇస్లాంలో ఇలాంటి హేతువులేని విషయాలను మూలం చేసుకునే పండుగలకు స్థానం ఇవ్వరు కాబట్టి ఈ పీర్ల పండుగకు వ్యతిరేకంగా ఫత్వాలు ఉన్నాయి. అందుకే ఈ విషయం నిషిద్ధం అని తెలిసే కొద్దీ ఈ పండుగను ఆచరించే ముస్లిముల సంఖ్య తగ్గుతోంది. " ఊదు వేయందే పీరు లేవదు " ఊదు అంటే సాంబ్రాణి పొగ, పీరమ్మ, పీరుసాయిబు అనే పేర్లు తెలుగునాట ప్రసిద్ధి.

**పీర్ల పండుగ చరిత్ర....**
మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది.ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల.ప్రాచీన కాలంలో అరబ్బులు (అరేబియాలోని యూదులు, క్రైస్తవులతో సహా) ఈ క్యాలెండర్ ను వాడేవారు.ప్రాచీనకాలంలో ఆషూరా దినం,అనగా మొహర్రం యొక్క పదవ తేదీని, అనేక సాంప్రదాయక గుర్తుల కనుగుణంగా పర్వమునగాను పండుగగానూ జరుపుకునేవారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం కోసం,మానవ హక్కుల కోసం జరిగిన చరిత్రాత్మక పోరాటం ' మొహరం'.ఈ పేరు వినగానే పీర్లు, నిప్పుల గుండాలు, గుండెలు బాదుకుంటూ ' మాతం 'చదవటాలు గుర్తుకొస్తాయి. మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు.సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త (స) పరమపదించారు. ప్రజలు ప్రజాస్వామ్య రీతిలో తమ ప్రతినిధుల్ని ఖలీఫాలను ఎన్నుకోవాలి.హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ అలీ ఈ విధంగా ఎన్నికైన ఖలీఫాలే.ఇమామ్ హసన్,ఇమామ్ హుసైన్ – ఇరువురు దైవ ప్రవక్త మహమ్మద్ (స) మనవలు. హజ్రత్ అలీ తనయులు. హజ్రత్ అలీ తరువాత ప్రజలు ఇమామ్ హసన్‌ను ప్రతినిధిగా ఎన్నుకొన్నారు.అప్పుడు సిరియా ప్రాంత గవర్నర్ మావియా.అతనిలో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్తగతం చేసుకోవాలని కుట్ర పన్నాడు. యుద్ధం ప్రకటించి ఇమామ్ హసన్‌ను గద్దెదించాలనుకొన్నాడు. యుద్ధంలో పాల్గొంటే అమాయక సోదర ప్రజలు ప్రాణాలు కోల్పోతారనే బాధాతప్త హృదయంతో రణ నివారణ కోసం ఇమామ్ హసన్ ప్రజలు తనకు కట్టబెట్టిన పదవిని త్యజించారు.మావియా కుట్ర ఫలించింది.అయితే కొద్ది వ్యవధిలోనే హసన్ విషప్రయోగానికి గురై హతులయ్యారు.నిరంకుశంగా మావియా తన కుమారుడు యజీద్‌ను రాజ్యాధికారిగా అనంతరం నియమించాడు. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ననుసరించి సంప్రతింపులే సమస్యల విమోచనకు మార్గాలు. చర్చల కోసం ఇమామ్ హుసైన్ రాజధాని కుఫాకు బయల్దేరారు.యజీద్‌కు విషయం తెలిసింది.పాషాణ హృదయుడైన అతడు ఇమామ్ హుసైన్‌ను మార్గం మధ్యలో అడ్డుకొని లొంగదీసుకోవడానికి సైన్యాన్ని పంపాడు. ఇమామ్ పరివారాన్ని కర్బలా అనే చోట అడ్డగించి యజీద్‌ను రాజుగా అంగీకరించమని సైన్యాధిపతి హెచ్చరించాడు లేదా యుద్ధానికి సిద్ధపడమన్నాడు. మిత్రులు,కుటుంబ సభ్యులు, స్త్రీలు,పిల్లలు కలిసి మొత్తం 72 మంది ఇమామ్ హుసైన్ వెంట ఉన్నారు.పది రోజులు యుద్ధం జరిగింది.ఇమామ్ హుసైన్ పరివారం స్వల్పమైనా వీరోచితంగా పోరాడి అశువులు బాసింది.పదోరోజు హుసైన్ ఒక్కరే మిగిలారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువునడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు.ప్రార్థనలో నిమగ్నమై ఉండగా శత్రువులు భీరువులై ఇమామ్ హుసైన్‌ను వెన్నుపోటు పొడిచి సంహరించారు. మొహర్రం పది రోజులు విషాద దినాలు. తెలుగు ప్రాంతాల్లో, మరీ ముఖ్యంగా నిజాం పాలిత ప్రాంతాల్లో మొహర్రం పండుగను ముస్లిములే కాక అన్ని వర్గాల ప్రజలూ జరుపుకోవడం వందలాది ఏళ్ళుగా సాగుతోంది. యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య 1830 జూన్ 29న నిజాం పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైన మొహర్రం పండుగను తాను రచించిన కాశీయాత్ర చరిత్రలో అభివర్ణించారు. ఆయన హైదరాబాద్ ప్రాంతంలో జరిగిన మొహర్రం పండుగ వైభవాన్ని ఇలా వర్ణించారు. షహరు(హైదరాబాదు)కు కంచికి గరుడసేవ ముఖ్యమైనట్టుగా ఆ మొహర్రం పండుగ ప్రబలమైన యుత్సవము. ఆ యుత్సవ కాలములో పరమాత్ముని చైతన్యము ఆ షహరులో నెక్కువగా ప్రకాశించుటచేత అనేక వేలమంది యితర మతస్థులుగా నుండేవారు కూడా షహరుకువచ్చి ఆ తొమ్మిదో దినము మొదలు ఆఖరువరకు నుంచున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి గౌరవ అధ్యక్షులు మహబూబ్ అలీ, అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు అమర్, సభ్యులు హాజీమియా, బందేఅలీ,రోషనలి,సర్వర్, పోచయ్య,ఆరిఫ్,హుస్సేన్ అలీ, ఇమ్రాన్,అన్వర్,రహీం రాజు,చోటుమియా,అప్పు, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో రైతులగోడు విన్నవించిన పట్టించుకొని అధికారులు

**కోనరావుపేట:జూలై.6(ప్రజా జ్యోతి)**



మండలం లోని రామన్నపేట గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 46 లో సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల భూమయ్య, గరుగుల చెంద్రారెడ్డి త్రోవ కబ్జా చేయడం వలన సుద్దాల, చంద్రగిరి, రామన్న పేట గ్రామస్థుల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగదాంతో అదే సర్వే నెంబర్ 46లో పట్టా భూమి ని సేద్యం చేసుకుంటున్న చిన్న సన్నకారు దళిత రైతులు అయినటువంటి మాసం దేవవ్వ, మాసం వజ్రవ్వ అనే రైతులను దారి లేకుండా చేసి భూమి సేద్యం చేసుకొని జీవన కొనసాగిస్తున్నారు.ఈ పంట చేను లో పంట పండితే గాని జీవనం కొనసాగాని నిరుపేద రైతుల్ని ఇబ్బందులు గురి చెస్తున్నారు పలుమార్లు ప్రజావాణి లో కలెక్టర్ కు సమస్య తెలియ జేసినా అధికారులు ఎలాంటి స్పందన లేకపోవడంతో మాకు న్యాయం చేయలని రైతులు వాపోతున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపాలి

**ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల ఇన్చార్జి కొండల రాజేందర్ కుమార్ మాదిగ పిలుపు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై 6:** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపాలని ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల ఇన్చార్జి కొండల రాజేందర్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాల్లో కొండల రాజేందర్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎం ఎస్ పి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పాలకుర్తి మండల ఇంచార్జి మండలలో గ్రామ కమిటీ లు వేస్తూ మాదిగల చైతన్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం జులై 7 జాతి జండా పండగలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం. ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల ఇంచార్జి కొండల రాజేందర్ కుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ దిమ్మె కట్టడానికి రాజేందర్ కుమార్ మాదిగ వారితో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు.వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించారు. అందువల్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించిందని అన్నారు. ఈ ఫలితాల అన్ని వర్గాలు పొందుతున్నారని అన్నారు.అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రజల హృదయాల్లో నేటికి సజీవంగా బ్రతికున్న ఏకైక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం చైతన్యమై మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మహజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ దిశగా అన్ని కులాలు ఆలోచించాలని అన్నారు.

# 'స్థానిక' సందడి..

**కరీంనగర్ టౌన్, జూలై 6:** బల్దియా ఎన్నికలకు ఇంకా ముహూర్తం ఖరారు కాలేదు. ఎప్పుడు జరుగుతాయో తెలియదు. కానీ నగరంలో పలు డివిజన్లలో అప్పుడే ఎన్నికల కోలాహలం కనిపిస్తోంది. వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తయింది. ఎన్నికలపై అధికారులకు సమావేశాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 30లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ అందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది. దీంతో పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే లేదా ఆ తర్వాత కొద్ది రోజులకైనా మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని రాజకీయ శ్రేణులు భావిస్తున్నారు. మరికొందరు అక్టోబరు, నవంబరు లేదా ఈ ఏడాది చివరలో తప్పకుండా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని, హైకోర్టు ఈ ఎన్నికలపై జోక్యం చేసుకుంటుందని ఢంకా బజాయించి చెబుతున్నారు. దీంతో ద్వితీయశ్రేణి నాయకులంతా ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. అటు గ్రామాల్లో ఇప్పటికే ఎన్నికల వేడి రాజుకోగా ఇటు మున్సిపాలిటీల్లోనూ ఎన్నికల సందడి మొదలైంది. కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా పోటీ చేయాలకునే ఔత్సాహికులంతా అప్పుడే ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు.

**సన్నద్ధమవుతున్న ప్రధాన పార్టీలు**

కరీంనగర్ కార్పొరేషన్లో కొత్తపల్లి మున్సిపాలిటీతోపాటు శివారు గ్రామాలను విలీనం చేసి 66 డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయడంతోనే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తోపాటు ఎంఐఎం, వామపక్షాలు తమ ద్వితీయశ్రేణి నాయకులకు ఎన్నికలకు సన్నద్ధం కావాలంటూ పిలుపునిచ్చాయి. ప్రజల్లోకి వెళ్లి కార్పొరేషన్‌పై జెండా ఎగురవేసేందుకు ప్రణాళికలు రచిస్తూ మరోవైపు మాజీ కార్పొరేటర్లు, విలీన కొత్తపల్లి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**మారిన డివిజన్ల స్వరూపం**

డివిజన్ల స్వరూపం మారడంతో కొత్తగా ఏర్పడిన డివిజన్లలో ఈసారి పోటీ చేస్తే ఎలా ఉంటుందని కొత్తగా బరిలోకి దిగేందుకు ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్లు ఎలా ఉంటాయో, డివిజన్లలో రిజర్వేషన్ తమకు అనుకూలంగా ఉంటుందో లేదో, రిజర్వేషన్ల వెల్లడి తర్వాత ఆలోచిస్తామనుకునేవారు కొంతమంది ఉన్నారు. డివిజన్ల ఓటర్లను పరిశీలించి తప్పకుండా రిజర్వేషన్ తమకు అనుకూలంగా వస్తుందనుకునే నాయకులు, కొత్తగా పోటీచేయాలనుకునేవారు అప్పుడే సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని షురూ చేశారు. కొందరు డివిజన్లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని ఓటర్లతో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు వారికి గుడ్ మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరికొందరు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో తాను ఈ డివిజన్ నుంచి పోటీ చేస్తున్నాను, ఆశీర్వదించండంటూ ప్రచారం చేసుకుంటున్నారు. డివిజన్లలో తిరుగుతూ తనకు అనుకూలంగా ఉందని, పోటీ చేయాలని అందరూ ఒత్తిడి చేస్తున్నారంటూ మీ సహకారం ఉండాలని కోరుతున్నారు. ఆయా డివిజన్లలోని సమస్యలపై తాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని, తను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటానంటూ అప్పుడే హామీలు గుప్పిస్తున్నారు.

**మళ్లీ అవకాశం ఇవ్వాలంటున్న మాజీలు**

మాజీ కార్పొరేటర్లు మరోసారి తమకే అవకాశమిస్తారని భావిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. మరోవైపు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆఆర్ఎస్ మూడు పార్టీలతోపాటు ఎంఐఎం కూడా మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. దీంతో పార్టీ టికెట్ల కేటాయింపులో ఈసారి తీవ్ర పోటీ ఉంటుందని భావిస్తుండడంతో అప్పుడే ఐఔత్సాహికులు నేతల చుట్టూ ప్రదక్షిణలు ప్రారంభించారు. డివిజన్లో ఆయా పార్టీల్లో పోటీ చేసేందుకు ఎవరు ఉత్సాహంగా ఉన్నారో ఆరా తీస్తున్నారు. కొన్ని డివిజన్లలో పోటీ ఎక్కువగా ఉంటుందని భావిస్తున్న నాయకులు వేరే పార్టీలో చేరడమా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడమా అని ఆలోచిస్తున్నారు. టికెట్ తనకే వస్తుందని ఇప్పటికే నేతలు తమకు హామీ ఇచ్చి పని చేసుకోమ్మనన్నారని, డివిజన్ ప్రముఖులు, వాకర్స్, ఓటర్లను ప్రభావితం చేసే కాలనీ వెల్ఫేర్ సంఘాలు, అపార్ట్‌మెంట్ సంఘాలను కలుస్తూ ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రోజురోజుకు డివిజన్లలో ఎన్నికల వేడి రాజుకుంటుంది.

## కనగర్తిలో ఒకరికి డెంగ్యూ నిర్ధారణ

**కోనరావుపేట:జూలై. 6(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఒకరికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినది. గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి గత ఐదు రోజుల నుండి జ్వరంతో బాధపడుతు ఈ నెల 4న వేములవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోగా డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. దీంతో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై పటిష్ట చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని సంబంధిత అధికారులు దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి వైద్య బృందం గ్రామంలో జ్వర పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

**కోనరావుపేటజూలై. 6(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన వెంగల శంకరయ్య గౌడ్ తాటిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. శంకరయ్య గౌడ్ రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారీ కిందపడ్డాడు. దీంతో చేతులకు,కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు తీవ్ర గాయాలైన శంకరయ్య ను ఆస్పత్రికి తరలించారు.

## భారత మినీ డోర్ ఆటో యూనియన్ కార్యవర్గం



**చొప్పదండి, జూలై 6 (ప్రజా జ్యోతి):** చొప్పదండిలో ఆదివారం భారత మినీ డోర్ ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా చొక్కల లక్ష్మణ్, అధ్యక్షులుగా చొక్కాల రమేష్, ఉపాధ్యక్షుడిగా కొక్కుల కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఓలువత్తుల రవి, కోశాధికారిగా బరిబద్దల మన్మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాలారి ప్రసాద్, యామ తిరుపతి, సభ్యులు లంక రవి, పోగుల రమేష్, నరుకుల గంగరాజు, కల్లపెల్లి శంకర్, కోడూరు లక్ష్మణ్, ఏగోల్లపు రాజకుమార్, ఘర్షకుర్తి భీమయ్య, చీకట్ల శంకర్, తడగొండ వెంకటస్వామి, రేగుల సతీష్, వెలుగు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి..!

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దామెఋప్పుల చంద్రమౌళి(సి.యం)**

**సంగెం,జూలై06(ప్రజాజ్యోతి):** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకే వెళ్లాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు దామెఋప్పుల చంద్రమౌళి (సి.యం)అన్నారు.ఆదివారం రోజునమండలంలోని మొండ్రాయి (గొల్లపల్లి)గ్రామంలో(204)పోలింగ్ బూతు అధ్యక్షుడు దాసరి నరేష్ ఆధ్వర్యంలో డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా అతని జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖర్జీ చేసినటువంటి దేశ సేవను స్మరించుకుంటూ వారు చెప్పినటువంటి మాటలను"భారతదేశం యొక్క ఐక్యత సమగ్రత కోసం పోరాటం"ముఖర్జీ భారతదేశ విభజన తరువాత,కాశ్మీర్ భారతదేశంలో పూర్తి స్థాయి భాగంగా ఉండాలని గట్టిగా వాదించాడు.అతను"ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన ఔర్ దో నిషాన్ నహీ చలేంగే") అని నినాదం ఇచ్చాడని...తెలియజేస్తూ అద్భుతంగా అతని జయంతిని ఘనంగా నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలనైనా నాటాలి

**14వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలు నాటాం**

**ఈ ఏడాది 45లక్షల మొక్కలను నాటడమే మా లక్ష్యం**

**మొక్కలు నాటడం వల్లే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం**

**వన మహోత్సవంలో సింగరేణి సిఎండి బలరాం**



**గోదావరిఖని , జులై 6(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలనైనా నాటాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆర్జీవన్ ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ ఫిల్టర్ బెడ్ వద్ద మనోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై 500 మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రతి అడుగు పచ్చదనం కోసమే ఉండాలని,ఇందుకోసం ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాలలో కనీసం మూడు మొక్కలను నాటడంతో పాటు వాటిని పెంచాలని కోరారు.భావితరాలకు,వారసులకు ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని,మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అన్నారు.సింగరేణి ఇప్పటికే 14వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని,అవి ఇప్పుడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయన్నారు.సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని,మొక్కలు నాటడం వల్ల మాత్రమే సాధ్యపడిందన్నారు.కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు,రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో మరోప్రదేశానికి తీసుకెళ్లి తిరిగి నాటామని గుర్తు చేశారు.పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నామని,తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.సింగరేణి ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాతామన్నారు.అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని బలరాం పిలుపునిచ్చారు.అనంతరం ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని,చైర్మన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి.మల్లేష్,ఏఐటియుసి,డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సేవా అధ్యక్షురాలు అనిత లిలిత్ కుమార్,యస్ ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్,డీజీఎం ఫారెస్ట్ కర్ణ,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి,అరెల్లి పోషం,సీనియర్ పర్సనల్ అధికారులు నాగుల వేణు,హనుమంత రావు,ఇతర ఏరియా జిఎం లు ఎజంట్స్ మేనేజర్లు,అధికారులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ గ్రామం లో ఘనంగా మొహరం వేడుకలు



**రాయికల్ జులై 6 ప్రజా జ్యోతిః** అల్లీపూర్ గ్రామంలో మొహరం పండగ సంబరాలు ఘనంగా జరిగాయి యువకులు పులి వేషధారణలు వేసి మొక్కులు చెల్లించి చాల ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు పీరీల ఊరేగింపులో గ్రామ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగాడాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**చొప్పదండి, జులై 6 (ప్రజాజ్యోతి):** నెహ్రూయువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో ఆదివారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత అని కొనియాడారు.బ్రిటిష్ వారు భారత దేశాన్ని చీల్చి పాకిస్తాన్ ఏర్పాటు చేస్తే, పాకిస్తాన్ పుట్టక ముందే దాన్ని చీల్చిన ఘనత ఆయనదని అన్నారు. దేశలో జాతీయవాద రాజకీయానికి ఆ మహనీయుని అంకురార్పన ఇవాళ మహావృక్షంగా విస్తరించడం ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ,అనిల్,చల్లా అనూష్ ,జాగిరి రాజేందర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**-శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో కొనసాగుతున్న బిజెపి**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర.**



**కరీంనగర్ బ్యూరో,జూలై 06, (ప్రజాజ్యోతి):** జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత, భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు . తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణ వద్ద 11 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని విజయవంతంగా కోనసాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తూరి శ్రీనివాస్, 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి, బండి స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**కరీంనగర్ బ్యూరో,జూలై 06, (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఆరేపల్లి మెయిన్ రోడ్డులో మసీద్ వద్ద నుండి ఎస్డీఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గత పాలకులు శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని అన్నారు.నగరం విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాల్సిన అవసరముందని ఆదిశగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా ప్రణాళిక తయారు చేశామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్,ఎట్టపు వేణు,తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి,బుర్ర గౌరయ్య,బత్తిని అనిల్, శ్రీకాంత్,అనిఖిత్, రాజయ్య,బాలమల్లు,సాగర్,మురళి తదితరులు పాల్గొన్నారు.



# పలు ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

**జగిత్యాల టౌన్, జూలై 06, ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణంలోని వివిధ ఆలయంలలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక పూరనిపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ఉదయం 4 గం ల నుండి 6 గం వరకు స్వామివారి మూల విరాట్ కి భక్తులచే ప్రత్యేక పంచఅమృతల్తో అభిషేకం నిర్వహించారు తదుపరి



స్వామి వారికి పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శనము ఇచ్చారు.
ఈ కార్యక్రమం అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.
ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కె ఎన్ ఆర్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**జగిత్యాల టౌన్(ప్రజా జ్యోతి) జులై 6:** ప్రముఖ న్యాయవాది బిట్ల నర్సయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ఆయనను ఘనంగా సన్మానించారు.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నర్సయ్య పాతిక సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో రాణిస్తూ ఆయన కంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. నరసయ్య సేవల్ని గుర్తించిన ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నర్సయ్య మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలువురు మాట్లాడుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన బిట్ల నర్సయ్య మన వాకర్స్ అసోసియేషన్లో సభ్యులుగా ఉండడం మన అసోసియేషన్ కి ఒక గౌరవం అన్నారు.అందరితో కలివిడిగా ఉండే నర్సయ్య తో



తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ సురేష్,ఉపాధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సాగి శ్రీధర్ రావు, గౌరవ అధ్యక్షులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ఐక్యతకు ప్రతీక మొహర్రం పండుగ

**-దావా వసంత సురేష్**

**జగిత్యాల టౌన్, జులై 06, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో 2025 జులై 06 ఆదివారం రోజున మొహరం పర్వదినాన్ని పరిష్కరించుకొని జగిత్యాల పట్టణంలో పిరులను దర్శించుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూత్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక,రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు తెలంగాణ ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతను, గంగా–జమునా తెహజీబ్‌ను చూపే సందర్భం అని అన్నారు.ఈ పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున అందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్ బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు అనురాధ లక్ష్మి రిజ్వాన్, గంగిపెల్లి వేణు,పెడం గంగాధర్, నీలి ప్రతాప్ సన్నిత్ రావు



,బాలే చందు రాజేష్ గాజుల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ



**జగిత్యాల టౌన్, జులై 06 ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ ని నిర్వహించారు 2025జులై 6 ఆదివారం (భానువాసరే ) ఆషాడ మాసం, కృష్ణ పక్షం, ఏకాదశి పర్వదినం సందర్భంలో ప్రత్యేక పల్లకి సేవను భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు.
సూర్య భగవానుని విశిష్టత ను వివరిస్తూ ఆదివారంసూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజుసూర్యదేవునిఆరాధించడం వల్లఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.ఏకాదశి పర్వదినంపురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.
ఈ కార్యక్రమములో ఆలయ కమిటీఫౌండర్ %డ%చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పల్లెర్ల ఉమాపతి, మార రాజేశం, గూడూరు శ్రవణ్ కుమార్, సంపోద్రి, ప్రవీణ్ మనోహర్ అర్చకులు చిలకముక్కు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సీఏ ఫలితాల్లో విజయం సాధించిన పూర్వ విద్యార్థి



**మల్లాపూర్ జూలై 06,(ప్రజాజ్యోతి):** మల్లాపూర్ మండలంలోని మారుమూల గ్రామానికి చెందిన వడ్లకొండ రమేష్-జమున కూతురు వడ్లకొండ వాహిని ఆదివారం విడుదల అయిన సీఏ (చార్టెడ్ అకౌంట్) లో ఉత్తీర్ణత సాధించిందని పూర్వ పాఠశాల కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేరళ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ సింగ్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి సీఏ లో ఉత్తీర్ణత అవ్వడం చాలా గర్వంగా ఉందని తెలిపారు.మారుమూల గ్రామంలో మొదటి సిఏ అవ్వడం గ్రామానికే గర్వకారణం అన్నారు.ఇంతకాలం కష్టపడి చదివిన విద్యార్థినికి సీఏ ఫలితాల్లో విజయం ఒక గొప్ప గౌరవమనీ అన్నారు.ఇలానే ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురారు సికె షీనా,విద్యార్థి తల్లిదండ్రులు,సీఏ ఫలితాల్లో విజయం సాధించిన వాహిని ని గ్రామస్తులు అభినందించారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

**పాలాభిషేకం చేసిన కోనాపూర్ గ్రామస్తులు**

**కొడిమ్యాల,జూలై 06,(ప్రజాజ్యోతి):**కొడిమ్యాలమండలం కోనాపూర్ పరిసర గ్రామ ప్రజలు,రైతులు విద్యుత్ కొరతతో ఇబ్బందిపడుతున్న విషయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా వారి కోరిక మేరకు 33/11 కెవిఏ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు



చేపించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోకల శ్రవణ్, అవురకొండ విజయ్,దుమాల నర్సయ్య,పులిఅంజయ్య,సంతోష్అడ్వకేట్,తిరుపతి,దుర్గయ్య,శ్రీనివాస్,రవేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షుని ఘనంగా జన్మదిన వేడుకలు



**జగిత్యాల టౌన్, జులై 06, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షుడు సముద్రాల తిరుపతి జన్మ దిన సందర్భంగా పట్టణంలో ని సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం రోజున జగిత్యాల గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షులు సముద్రాల తిరుపతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరుముళ్ళ పవన్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ ఉపాధ్యక్షులు బద్దెల గంగ రాజ్యం తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ పల్లికొండ రవి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పట్టు రాకేష్ మాటూరి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మొహర్రం వేడుకలు

### వాడవాడలా గస్తీ నిర్వహించిన ఎస్సై సందీప్

**కొడిమ్యాల,జూలై 06,(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలో ఆదివారం మొహర్రం వేడుకలు ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు.గతంలో జరిగిన గొడవల దృష్ట్యా ఈసారి భక్తులకు,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మొహర్రం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సందీప్ వాడవాడలా గస్తీ నిర్వహించారు.



## తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బలే శోభారాణి, శేఖర్

**రాయికల్ జులై 06 (ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి అనుగ్రహంతో మహిళలు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పురోహితులు గురులింగం విక్రమ్ ,సుధీర్,విజయ్ మరియు బాలె శోభ రాణి, మాజీ సర్పంచ్, బాలె చంద్ర శేఖర్,మాజీ ఎంపీటీసీ, గ్రామస్తులు పాలుగోనారు.



## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

### -మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల జులై 06 ప్రజాజ్యోతి ప్రతినిధిః**100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోరుట్ల పట్టణంలోని పలు వార్డులలో రోడ్డు భద్రతను, నీరు నిల్వకుండా నిరోధించడం, వీధులు, రోడ్లు, ప్రజా ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలు, గుంతలను గుర్తించి భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్ధాలతో పూడ్చడం జరుగుతుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా మీ ఇంటి చుట్టుపక్కలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ ఇంటి నుంచి వచ్చే తడి, పొడి హానికర చెత్తలను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు తొందరగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అల్లీపూర్ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఘనంగా అభిషేక, అర్చనలు

**రాయికల్ జులై 6 ప్రజా జ్యోతిః** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆంజనేయ స్వామి దేవాలయం లో (కచేరి వద్ద), ఆలయ అర్చకులు వినయ్ కుమార్, దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అభిషేక, అర్చనలు , సీతారామచంద్ర స్వామి వారి యొక్క విశేష అభిషేక కార్యక్రమంలు అంగరంగ వైభావంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోడ్డండ్ల రాజా గోపాల్ గౌడ్, సభ్యులు అనుమల్ల మహేష్, బర్ల లవన్ కుమార్ గౌడ్, అనుమల్ల ప్రవీణ్, గోడ్డండ్ల శ్రీనివాస్ గౌడ్, గోడ్డండ్ల పెద్ద గోపాల్ గౌడ్, నామని శ్రీనివాస్, మొర భాను, మిట్టపల్లి రాజేందర్, సోమ సంతు, మండ బక్కన్న, బండారి ముత్తన్న, భక్తులు,, గ్రామ ప్రజలు, మరియు ఆడపడుచులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి దేవాలయ ఉత్సవ కమిటీ తరపున పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.



# ఆషాఢమాసంస్కృష్టి రహస్యం, ఆచారాల ఆనవాళ్లు

### ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్



**జగిత్యాల, జులై06, ప్రజాజ్యోతిః** ఆషాఢమాసం పుట్టుక ప్రకృతి జీవచక్రానికి సంబంధించిన ఒక సూత్రమైన ఆధ్యాత్మిక కాలమాన చిహ్నం. ఇది ఉత్తరాయణదిశలో వచ్చేఉత్తరాషాఢనక్షత్రానుకూలంగా ఏర్పడిన కాలపరిమాణం. ఈ మాసంలో భూమిపై వేడి పెరుగుతుంది. ఆ వేడి వర్షానికి కారణమవుతుంది. వర్షాలు జీవనానికి మూలం, విత్తనాల మొలకెత్తుదలకు ఇది అవసరమైన కాలం. ఇదే భగవంతుని సృష్టి నైమిత్తికత్వం. ఇలాంటి శక్తివంతమైన ప్రకృతి మార్పుల నేపథ్యంలో మానవసంతానం విషయంలో సంతులనాన్ని పాటించాలనే సంకల్పమే పెద్దలు ఆచారాల రూపంలో మనకు అందించారు.ఆషాఢ మాసంలో పెళ్లైన వధూవరులు కలసి ఉండరాదు అనే ఆచారం దీనికి ఉదాహరణ. ఈ కాలంలో వాతావరణ మార్పుల వల్ల కొత్త సూక్ష్మజీవులు జన్మిస్తాయి. వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముంటుంది. వైద్య సదుపాయాలు లేకుండా ఉండే పూర్వకాలంలో, గర్భధారణ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడమే ఈ ఆచారాల వెనుక ఉన్న మౌలికత. అందుకే కొత్త వధువు అత్తవారింట ఉండకూడదు, ఆమెను పుట్టింటికి పంపించే ఆచారం ఏర్పడింది.ఇది కేవలం శాస్త్రీయం మాత్రమే కాదు, ఆధ్యాత్మికతను అద్భుతంగా మిళితం చేసిన సంస్కృతి. శ్రీమహావిష్ణువు పాలకడలిలో ఆరు నెలలు శయనిస్తాడనే విశ్వాసంతో, ఆషాఢం మొదలుకొని ఆరు నెలలు శుభకార్యాలు నిర్వహించకూడదు అనే సంప్రదాయం ఏర్పడింది. విష్ణు తేజం లేని ఈ కాలాన్ని సూన్య మాసంగా పరిగణించేవారు.ఆషాఢ మాసంలో కొత్తగా పెళ్లైన వధువు పుట్టింటికి పంపించే సాంప్రదాయాన్ని ఆషాడా పట్టీ, శ్రావణంలో తిరిగి అత్తవారింటికి తీసుకురావడాన్ని శ్రావణా పట్టీ అంటారు. ఇవి కుటుంబ బంధాల పరస్పర ప్రేమను, గౌరవాన్ని సూచించే అనుభూతులు.ఈ మాసంలో ప్రారంభమయ్యే చాతుర్మాస వ్రతము ఆరోగ్యకర జీవనశైలికి మార్గదర్శకం. ప్రతి మాసం ఒక పదార్థాన్ని వదలడం వల్ల శరీరానికి డిటాక్స్ లాంటి ప్రయోజనం కలుగుతుంది:ఆషాఢం: ఆకుకూరలు వద్దు (విరోచనాలు, జీర్ణ సమస్యలు నివారించేందుకు)శ్రావణం: పెరుగు వద్దు (అమ్లత్వాన్ని నియంత్రించేందుకు)భాద్రపదం: పాలు వద్దు (గొర్రెలు, ఆవుల కలుషిత పాలు వల్ల వచ్చే ప్రమాదం నివారించేందుకు)ఆశ్వీయుజం %-% కార్తీకం: పప్పుదినుసులు వద్దు (శరీరానికి తేలికపాటు చేయడానికై)ఇవన్నీ కాలానుగుణంగా ఆరోగ్య పరిరక్షణకు ఏర్పడిన సంప్రదాయాలే గానీ మూఢనమ్మకాలు కాదు.ఈ విధంగా, ఆషాఢ మాసం ఒక పరిపూర్ణ జీవనశాస్త్రాన్ని, శాస్త్ర సమ్మేళనాన్ని, ఆధ్యాత్మికతను, ఆరోగ్యపరంగా మానవ జీవన రహస్యాన్ని విశదీకరించే అద్భుత కాలగణన. మన పెద్దలు ఈ సూత్రాలను సామాజిక నియమాలుగా మలచి, ఆరోగ్యసంపన్నమైన సమాజాన్ని నిర్మించారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కలిసికట్టుగా ముందుకు సాగాలి

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల జులై 06 ప్రజాజ్యోతి ప్రతినిధిః** భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై దేశ పౌరులుగా ప్రజలందరు ఏకమై కలిసి కట్టుగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు.ఆదివారం కోరుట్లలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మున్సిపల్, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ సంఘ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాలకు శ్రమజీవులకు కార్మికుల పక్షాన అనేక సంస్కరణలు తెచ్చిన ఆద్యుడు భారత పార్లమెంట్ లో నలభై ఎండ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు దేశ అత్యున్నత అవార్డు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతటి మహానీయుని పెరిట కోరుట్ల పట్టణంలో నిర్మాణం అవుతున్న పార్కు పనులు మధ్యలోనే అగిపోవడం బాధకరమని ఇకనైనా వెంటనే సంబందిత కాంట్రాక్టర్లని పిలిచి పనులు పూర్తి చేయించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ ను పేట భాస్కర్ కోరారు. ఈకార్యక్రమంలో విగ్రహా కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్యాల లచ్చయ్య, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ నాయకులు బెక్కెం అశోక్, బొల్లె గంగాధర్, పసుల చిన్నయ్య, సామల్ల దశరథం,శనిగారపు రాజేశ్వర్, చిట్యాల అశోక్, రాంబాబు, రవి సంజీవ్, రూపెష్, రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల జులై 06 ప్రజాజ్యోతి ప్రతినిధిః** కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుమందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు, ఎంబేరి సత్యనారాయణ, చిట్యాల లక్ష్మణ్, తేడ్డు విజయ్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.